The cruise ship is arriving from August 4th, 2025 to August 22nd, 2025 at the VPA Cruise Terminal. The VPA authorities are making the necessary arrangements.



# ఆగస్టులో విశాఖకు క్రూయిజ్ షిప్

## ► ఏర్పాట్లు చేస్తున్న విశాఖ పోర్టు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్, జనవరి 25: ఆగస్టు నాటికి కార్డేలియా క్రూయిజ్ షిప్ విశాఖ పోర్టుకు రానుంది. పోర్టు యాజమాన్యం నిరంతర కృషి ఫలితంగా, ఈ క్రూయిజ్ షిప్ పుదుచ్చేరి, చెన్నై, విశాఖ మధ్య ఆగస్టు 4నుంచి 22వ తేదీ వరకు మూడుసార్లు సర్వీసులు నడిపేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. జీపీసీ షిప్పింగ్ (ఇండియా) సంస్థ ఈ సర్వీస్‌కు షిప్పింగ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తోంది. వాస్తవానికి విశాఖ పోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రూయిజ్ టెర్మినల్‌ను అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. ఇది ఒకేసారి 2వేల మంది ప్రయాణికులకు అవసరమైన అన్ని సేవల్ని అందించేలా రూపుదిద్దుకుంది. ఈ టెర్మినల్‌లో ఇమ్మిగ్రేషన్, క్లియరెన్స్ కౌంటర్లు, పార్కింగ్, డ్యూటీ ఫ్రీ షాప్స్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు లాంజ్‌లు కూడా ఉన్నాయి. అదే విధంగా విశాఖ సమీప పర్యాటక ప్రదేశాలకు కూడా అందుబాట్లో ఉంటుంది. అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత అనువుగా ఉంటుంది. ఈ టెర్మినల్‌ను 3,530 చ.మీ విస్తీర్ణంలో నిర్మించగా, గ్రౌండ్ ఫ్లోర్ 2,750 చ.మీ విస్తీర్ణంలో ప్రయాణికుల రాకపోకల కోసం ఉపయోగించేలా తీర్చి దిద్దారు. మొదటి అంతస్తు 780చ.మీ విస్తీర్ణంలో ఉండగా, టెర్మినల్ 180మీటర్ల పొడవు గల బర్త్‌ను కూడా కలిగి ఉంది. నాలుగు మూరింగ్ డాల్ఫిన్లతో కలిపి 330 మీటర్ల పొడవు, 37.6 మీటర్ల వెడల్పు, 8.1 మీటర్ల డ్రాఫ్ట్ గల పెద్ద క్రూయిజ్ షిప్‌లను సైతం ఇక్కడ హ్యాండిల్ చేయగలరు.




### ద వరల్డ్ మాదిరే..

విశాఖ పోర్టులో ఇప్పటికే అంతర్జాతీయంగా పేరొందిన లగ్జరీ క్రూయిజ్ షిప్ 'ద వరల్డ్' గతంలో తీసుకు వచ్చారు. విశాఖ పోర్టు అంతర్జాతీయ లైనర్లను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రముఖ క్రూయిజ్ పర్యాటక గమ్యస్థానంగా విశాఖ ఇప్పటికే అభివృద్ధి చెందింది. ప్రాంతీయ పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంలో పోర్టు.. ఏపీ ప్రభుత్వం, స్థానిక యంత్రాంగంతో కలిసి పని చేస్తోంది. ఇటీవల విశాఖ విచ్చేసిన ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ అమ్రపాలి అధ్యక్షతన సమావేశం జరగ్గా, టూరిజం ఆపరేటర్లు, ఇతర పీఎస్‌యూలకు విశాఖ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాల గురించి పోర్టు వివరించింది. ఈ టెర్మినల్ ఆర్థికంగా పర్యాటక రంగానికి కలిగించే ప్రయోజనాల్ని కూడా అధికారులు వివరించారు.

# ఆగస్టులో విశాఖ పోర్ట్‌కు క్రూయిజ్ షిప్

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం:** కార్డేలియా క్రూయిజ్ షిప్ ఆగస్టులో విశాఖపట్నం పోర్ట్‌కు రానుంది. ఈ క్రూయిజ్ షిప్... పుదుచ్చేరి, చెన్నై, విశాఖపట్నం మధ్య ఆగస్టు 4 నుంచి 22 వరకు మూడుసార్లు నడిపేందుకు సన్నాహాలు పోర్టు యాజమాన్యం చేసుకుంటోంది. ఈ సర్వీస్‌కు షిప్పింగ్ ఏజెంట్‌గా ఎంఎస్‌జీఏసీ షిప్పింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఉంటుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రూయిజ్ టర్మినల్‌ను విశాఖపట్నం పోర్ట్ అభివృద్ధి చేసింది. ఇది ఒకేసారి 2,000 మంది ప్రయాణికులకు అవసరమైన అన్ని సేవలను అందించే విధంగా రూపొందింది. టర్మినల్‌లో ఇమిగ్రేషన్, క్లియరెన్స్ కౌంటర్లు, పార్కింగ్, డ్యూటీ ఫ్రీ షాపులు, ఫుడ్ కోర్టులు, లౌంజ్‌లు ఉన్నాయి. విశాఖ నగర సమీపంలోని పర్యాటక ప్రదేశాలకు సమీపంగా ఉండటంతో అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత అనువుగా ఉంటుంది. ఈ టర్మినల్ మొత్తం 3,530 చ.మీ విస్తీర్ణంలో నిర్మించబడింది. గ్రౌండ్ ఫ్లోర్ 2,750 చ.మీ విస్తీర్ణంలో ప్రయాణికుల రాకపోకల కోసం ఉపయోగించ బడుతుంది,మొదటి అంతస్తు 780 చ.మీ విస్తీర్ణంలో నిర్మించబడింది. టర్మినల్ 180 మీటర్ల పొడవు గల బర్త్‌ను కలిగి ఉంది. నాలుగు మూరింగ్ డాల్ఫిన్లతో కలిపి 330 మీటర్ల పొడవు, 37.6 మీటర్ల వెడల్పు, 8.1 మీటర్ల డ్రాఫ్ట్ గల పెద్ద క్రూయిజ్ షిప్‌లను నిర్వహణను చూసుకోగలదు. లగ్జరీ క్రూయిజ్ షిప్ 'ది వరల్డ్'ను




ఇప్పటికే టర్మినల్ వద్ద బర్త్ చేశారు. ప్రాంతీయ పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులతో కలిసి వీపీటీ పని చేస్తోంది. ఇటీవల ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ అమ్రపాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పర్యాయక ఆపరేటర్లకు, ఇతర పీఎస్‌యూలకు విశాఖపట్నం అంతర్జాతీయ క్రూయిజ్ టర్మినల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాల గురించి వీపీటీ వివరించింది. ఈ టర్మినల్ ఆర్థికంగా పర్యాటక రంగానికి కలిగించే ప్రయోజనాల గురించి తెలిపింది. పర్యాటకాన్ని, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలను కొనసాగించడంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కృతనిశ్చయంతో ముందుకెళుతోంది. ఈ సమాచారాన్ని పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి.వేణు గోపాల్ మీడియాకు తెలిపారు.

# అలలపై కదిలే సౌధం!




విశాఖలోని అధునాతన టెర్మినల్ నుంచి క్రూయిజ్ సేవలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 4 నుంచి 22వ తేదీ మధ్య పుదుచ్చేరి, చెన్నైకు మూడు సర్వీసులు నడిపేందుకు కార్డేలియా క్రూయిజ్ షిప్ సిద్ధమవుతోంది. జీపీసీ షిప్పింగ్ సంస్థ ఈ సర్వీసులు నడపనుంది. అత్యాధునిక సౌకర్యాలు కలిగిన క్రూయిజ్ టెర్మినల్‌ను 2023 సెప్టెంబర్ 4న అధికారికంగా ప్రారంభించారు.

**వివరాలు 2లో** ▸